




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

Friday
25 July 2025

EDITOR: SHAIK.YACOOB PASHA PAGES: 12 VOLUME: 08 ISSUE: 119 COST: 3/- TELANGANA

శుక్రవారం 25 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 119 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

### ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష



## దేశానికి దిశ చూపేలా

# తెలంగాణ కులగణన

**రాహుల్ హామీ మేరకు పకడ్బందీగీ సర్వే**
**రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం**
**జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం**
**బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం**
**మోడీ ఒరిజినలో బీసి కాదు...కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,జూలై24:**

స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు.



## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా

# వాణిజ్య ఒప్పందం

**ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు**
**బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోదీ**



**లండన్,జూలై24:**

భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

**దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే**
**రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు**
**రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం**
**రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ**
**ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ,జూలై24:**

తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక



## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే

# దేశవ్యాప్త ఉద్యమం

**రాహుల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం**
**రాహుల్‌కు విషయాలన్నీ వివరించాం: మహేశ్ కుమార్ గౌడ్**

**న్యూఢిల్లీ,జూలై24:**

బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని



# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

**దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా**
**ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం**
**ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి**
**ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,జూలై24: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక



# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా

ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా

విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్ధంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు- సమావేశం జరిగిందన్నారు. మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు- తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు- వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఇస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని.. ఒకవేళ కేంద్రం ఆమోదం తెలపకుంటే.. రాహుల్ నేతృత్వంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.

దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ-గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

న్యూఢిల్లీ,జూలై24(ఆర్ఎన్ఎ): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

# సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

### అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం

### కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ

హైదరాబాద్,జూలై24: శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.



# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు

# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.

ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

# కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

### తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు

### సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

న్యూఢిల్లీ,జూలై24: కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ

మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ- పాత్ర అద్భుతం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.

# టిటిడికి దివంగత అధికారి విరాళం

### హైదరాబాద్‌లో 3కోట్ల ఇల్లు..66 లక్షల డిపాజిట్లు

### వీలునామా పత్రాలను అందచేసిన ట్రస్టీలు

తిరుమల,జూలై24: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిపై హైదరాబాద్‌కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి తన అపారమైన భక్తిని చాటుకున్నారు. మరణానంతరం టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, 66 లక్షల రూపాయల విరాళం టీటీడీకి చెందుతుందని వీలునామా రాశారు. ఈ వీలునామా రాసిన.. వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు చనిపోవడంతో వీలునామా ప్రకారం రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు- తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షల విరాళం టీటీడీకి అందిందిహైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న ఆనంద నిలయం అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును.. టీటీడీ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సేవలు అందిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు 36 లక్షల రూపాయలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్ట్కు÷- రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్‌లు వీలునామా ప్రకారం ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు. భాస్కర్ రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించారు.

# మార్చి 2026 నాటికి 1000 మంది మహిళలకు ఉపాధి సమకూర్చాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-అంగన్వాడీ సూపర్ వైజర్లకు స్మార్ట్ ట్యాబ్ పంపిణీ**
**జిల్లా మహిళా కేంద్రంలో మహిళలకు ఉపాధి కల్పన పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 అక్షరం న్యూస్**

మార్చి 2026 నాటికి 1000 మంది మహిళలకు ఉపాధి సమకూర్చాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం మహిళలకు ఉపాధి కల్పన పై కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. గత నవంబర్ నుండి ఇప్పటి వరకు జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన, గృహహింస నిరోధక చట్టం, గర్భవిచ్చితి నిరోధక చట్టం వెయ్యి కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. స్వయం సంఘాల గ్రామ అధ్యక్షులకు ప్రభుత్వం నిర్వహించే వివిధ పథకాలు గురించి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లా మహిళా స్వశక్తి కేంద్రం ద్వారా పెద్దపల్లి జిల్లాలోని కనీసం వెయ్యి మంది యువతులకు తప్పనిసరిగా స్వయం ఉపాధి పొందేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో బాలికలకు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని, పదవ తరగతి పాసైన తర్వాత ఏ కోర్సులు చదవాలి, ఏ కోర్స్ చదివితే ఎలాంటి ఉపాధి అవకాశాలు ఉంటాయన్న విషయమై ఒక పుస్తకం తయారు చేసి విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం జిల్లాలో పనిచేస్తున్న అందరూ అంగన్వాడీ సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్మార్ట్ ట్యాబ్ లు పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా ఇస్తున్న సేవలన్నీ కంప్యూటర్ ఆధారిత మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. అదే కాకుండా పిల్లల పెరుగుదలను కూడా కంప్యూటర్ ద్వారానే పర్యవేక్షించాల్సి వుంటుంది. ఇప్పటి వరకు ఈ పనులన్నీ సూపర్వైజర్లు తమ ఫోన్ ల ద్వారా నిర్వహిస్తున్నారు.

ఈ విషయంలో సూపర్వైజర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన జిల్లా కలెక్టర్ వాటికి లాప్టాప్ తో సమానంగా పనిచేసే స్మార్ట్ ట్యాబ్ లను మంజూరి చేసి వారికి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ అరుణ, కౌన్సిలర్ లు సంధ్య, సుచరిత, సమత తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయురాలు 5000 విలువగల టై,బెల్ట్ లు విద్యార్థులకు అందజేత



**ఓదెల/ పెద్దపల్లి జూలై 24(అక్షరం న్యూస్ )**

శ్రీరాంపూర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపూర్ పాఠశాలలో "ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి - సమాజ భాగస్వామ్యం" కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన శ్రీమతి నరెడ్ల వీరలక్ష్మీ రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సహకారంతో రూ. 5000 /- విలువ చేసే టై, బెల్ట్ లు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలు ఉంటాయని కావున గ్రామంలోని తల్లిదండ్రులు ఆలోచించి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించి మీ పిల్లల బంగారు భవితకు మార్గాలు వేయడంలో తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహ ఉపాధ్యాయులు సిహెచ్ విజయ్ కుమార్, ఎస్ శ్రీనివాస్ , ఐ ఈ ఆర్ పి సుమలత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలి

**స్థానిక సమరానికి బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉండాలి**
**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**కరీంనగర్ /చిగురుమామిడి /జులై24(అక్షరం న్యూస్)**

చిగురుమామిని గడ్డపై కాషాయం జెండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని గురువారం చిన్న ముల్కనూర్ గ్రామంలోని సింధు ఫంక్షన్ హల్ లో బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దూర్శెట్టి సంపత్ కుమార్,హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో చిగురుమామిడి మండలం ఎంపీపీ,జడ్పీటీసీ స్థానాలతో పాటు మెజారిటి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలతో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలచి చిగురుమామిడి గడ్డమీద కాషాయ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడూ వచ్చిన పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడవకముందే విఫలమైందని ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫమలైందని ఇంద్రమ్మ ఇల్లు తమ పార్టీ కార్యకర్తలకు ఇచ్చి చేతులుదులుపుకొందన్నారు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను కట్టించాలన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అటకెక్కించారని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అర్హులైన యువకులకు అందించాలని,మహిళలకు రెండు వేల ఐదువందల రూపాయల పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెప్యాల మురళీ మనోహర్,మాజీ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బుధర్తి మహేందర్,జిల్లా నాయకుడు ముంజ చంద్రయ్య,మండల మాజీ అధ్యక్షుడు అచ్చ రవీందర్,గర్ధస్ సతీష్,కంది శంకర్,భీమర లక్ష్మణ్,బుర్ర శ్రీనివాస్,గందే చిరంజీవి,ఐలపాక సాగర్,నక్క రాజేందర్,నడిగొట్టు కిరణ్,కాసాని సతీష్,పడాల శ్రీనివాస్,పెండ్యాల రాజేందర్,గట్టు సంపత్,పెసరీ హరీష్,బూత్ అధ్యక్షులు శ్యమకుర శేఖర్ రెడ్డి దొంత కర్ణకర్ బొల్లి సాయి కయ్యం రజనీకాంత్ బుస చెందు బరిగేల మోహన్ జూపాక రాకేష్ ఆరేళ్ల శ్రీనివాస్ నిమ్మ రమాకాంత్ రెడ్డి సిద్దెంకీ అనిల్ మిడిదొడ్డి ప్రశాంత్,పొత్తరవేని ఈశ్వర్,నమిళికొండా ప్రశాంత్,పైసా రాజశేఖర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13వ తేదీన పెన్షన్ దారుల సభను విజయవంతం చేయండి.



**చిన్న సుబ్బారావు మాదిగ ఎంఎస్ పి జాతీయ ప్రధాన కార్యదర్శి పిలుపు**

మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 24/అక్షరం న్యూస్ :-ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు కొమ్ము నాగరాజ్ (రాజేష్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముమ్మడి వరపూ చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ వృద్ధులు వితంతుల గ్రామ కమిటీలు నిర్మాణం చేస్తూ ఆగస్టు 13వ తారీకు పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మరియు గత ప్రభుత్వ కొత్త పెన్షన్లు పెట్టకుండా ఇప్పుడున్న ప్రభుత్వం రెండు వేల పెన్షన్ 4000 ఇస్తామని 4000 పెన్షన్ 6000 చేస్తామని మేనిఫెస్టోలో పెట్టుకొని 19 నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ పెంచడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచకపోతే ఆగస్టు 13వ తారీకు ఎల్.బి స్టేడియంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీత కార్మికులు పెన్షన్ దారులతో భారీ బహిరంగ సభను నిర్వహించి ఈ ప్రభుత్వాన్ని నిలదీయవలసి వస్తుందని వారు తెలిపారు మరియు కేసముద్రం మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా వల్లందాస్ అజయ్ ని ప్రకటించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జల్లే హరీష్,ఏర్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మేస్త్రి సెంట్రింగ్ చార్జీలు ఖరారు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మేస్త్రి %డ% సెంట్రింగ్ చార్జీలు,**
**ఇసుక సరఫరా పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మేస్త్రి %డ% సెంట్రింగ్ చార్జీలు 400 చదరపు అడుగుల ఇంటికి 1,55,000 రూపాయలు, 600 చదరపు గజాల ఇంటి నిర్మాణానికి 2 లక్షల 20 వేల రూపాయలను ఖరారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదలకు భారం కాకుండా ఇటీవల ఇటుక బట్టీల యాజమాన్యులతో చర్చించి అవసరమైన 12 వేల ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసల చొప్పున సరఫరా చేసేందుకు ఒప్పించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. అదే విధంగా గ్రామాలలో పర్యటన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిర్ణీత చార్జీ కంటే మేస్త్రి చార్జీలు అధిక మొత్తంలో తీసుకుంటున్నారని తెలుసుకున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మేస్త్రి సెంట్రింగ్ చార్జీలు 400 చదరపు అడుగుల ఇంటికి 1,55,000 రూపాయలు, 600 చదరపు గజాల ఇంటి నిర్మాణానికి 2 లక్షల 20 వేల రూపాయలను ఖరారు చేస్తున్నట్లు, దీనిపై ప్రతి మండలంలో సంబంధిత తహసిల్దార్ అధ్యక్షతన ఎంపీడీవో స్టేషన్ హెూదా అధికారి మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నిర్ణీత చార్జీల కంటే అధికంగా మేస్త్రి సెంట్రింగ్ చార్జీలు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గాను ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని , ఇంటి నిర్మాణానికి ఒక్కో ట్రాక్టర్ ఇసుక కూలి %డ% రవాణా చార్జీలు పెద్దపల్లి మండలంలో 1200, సుల్తానాబాద్ మండలంలో 900 , ఓదెల, శ్రీరాంపూర్ అంతర్గాం మండలాల్లో 1000, జూలపల్లి మండలంలో 1500 రూపాయలు, పాలకుర్తి, ధర్మారం మండలా లో 2200 , రామగుండం మండలంలో 2300, మంథని మండలంలో 1400 , కమాన్ పూర్, రామగిరి మండలాల్లో 2100 రూపాయలుగా నిర్ధారించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

లపేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు జిల్లా యంత్ర అన్నం తరపున పూర్తిస్థాయి సహకారం అందిస్తున్నామని లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

**మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ రవీందర్**



**కరీంనగర్/ చిగురుమామిడి /జులై 24(అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజా సమస్యలను పరిశీలిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ పథకాలు ప్రతిష్టాత్మకమైనవని ఆయన అన్నారు. ఎస్సీ కాలనీలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తయ్యాయని, మురికి కాలువ నిర్మాణానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నుండి 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. అంగన్ వాడి సెంటర్ బిల్డింగ్ మిగులు పనులకు 8 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. గత పదేళ్ళలో సొంత ఇల్లు, రేషన్ కార్డు లేని పేదింటి ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ బడుగు బలహీన వర్గాల పాలిట వరమనారు. ఎన్నికల ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, బెజ్జంకి అంజయ్య, పెసరి శ్రీనివాస్, జిల్లెల్ల రమేష్, బుర్ర శ్రీనివాస్, కవ్వంపెల్లి సంజీవ్, సిరవేణి సంపత్, అనువోజు బాల కృష్ణచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పి సి)ఆధ్వర్యంలో**
**మూడు దశల పోరాటం**
**టిపిటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య,కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్,యుటిఎఫ్ అధ్యక్షులు భూక్య శ్రీను,డిటిఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్యల డిమాండ్**

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 24/అక్షరం న్యూస్ :-**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రభుత్వం ముందుంచిన దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి,డిఏ,ఏకీకృత సర్వీస్ రూల్స్ మొదలగు 51 అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టిపిటిఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ్ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి(యు.ఎస్.పి.సి) చేపట్టిన మూడు దశల పోరాటం లో మొదటగా మండల కేంద్రంలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించాలన్న పిలుపు మేరకు గురువారం మండలంలోని యు.ఎస్.పి.సి.భాగస్వామ్య సంఘాలైన టీ.పి.టీ. ఎఫ్, డి. టీ.ఎఫ్.సంఘాల నేతృత్వంలో కేసముద్రం మండల తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, యు.టి.ఎఫ్ అధ్యక్షులు భూక్య శ్రీను,డి టి ఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్య లు మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉపాధ్యాయులకు,విద్యారంగానికి సంబంధించిన అనేక సమస్యలను పెండింగ్లో ఉంచిన గత ప్రభుత్వాన్ని గద్దె దించామని అన్నారు. కానీ ఏరి కోరి తెచ్చుకున్న ఈ ప్రజా ప్రభుత్వం కూడా ఆ సమస్యలను అలాగే కొనసాగించి ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇచ్చిన ఉచితాల హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం పరుగులు తీస్తుందని విమర్శించారు. కానీ ఉద్యోగస్తులకు మాత్రం హక్కుగా రావాల్సిన వాటిని పెండింగ్లో పెడుతుందని వాపోయారు. విద్యారంగంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పిఆర్సి,డి ఏ లు ప్రకటించాలని ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని, కస్తూరి బాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని గురుకుల వ్యవస్థను తొలగించి గ్రామాలలో ఉండే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఆ రోజె అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు,కార్యదర్శులు వీసం నర్సయ్య,ఊట్కూరి ప్రణయ్ కు మార్,జి. శ్రీనివాస్,తండా సదానందం,జిల్లా కౌన్సిలర్ సదయ్య,యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి లావుద్యా భద్రాసింగ్,కార్యదర్శి భట్టు భద్రు,డి టి ఎఫ్ జిల్లా కౌన్సిలర్ గంగుల శ్రీనివాస్,కార్యదర్శి సుంకరి రవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 24/అక్షరం న్యూస్ :-కే**

కసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా కేకును కట్ చేసి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండేటి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్,మాజీ సర్పంచులు సరిత,రమేష్, యనమల్ల ప్రభాకర్,పనికిర కొమర మల్లు,ఏర్పుల కుమారస్వామి,బుర్ర కుమార్, మరియు మాజీ వార్డు సభ్యులు,పార్టీ నాయకులు, పార్టీ ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్తామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఅలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ



రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

## ముంబయి బాంబు పేలుళ్ల కేసు..మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,జూలై24(ఆర్‌ఎన్‌ఎ):**

2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులను జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ ట్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది.



అంతేకాక, మహారాష్ట్ర ఆ÷ూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది. ఈ కేసు భారత న్యాయ వ్యవస్థలో ఉగ్రవాద ఆరోపణలు, దర్యాప్తు పద్ధతులపై మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

## అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి

## గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

వాషింగ్టన్,జూలై24: గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ



మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

### ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్

### తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్

హైదరాబాద్,జూలై24(ఆర్‌ఎన్‌ఎ): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.



## రష్యాలో ఘోర విమాన ప్రమాదం

### గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం

### 49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు

మాస్కో,జూలై24: రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు- వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు- అధికారులు నిర్ధరించారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

### ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు



ముంబయి,జూలై24: మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్‌ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్‌ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

## ములుగు జిల్లాలో భారీ వర్షాలు

### బొగత జలపాతం వద్ద ముంచెతుతున్న వరద

### పర్యాటకులు రాకుండా అధికారుల ఆంక్షల కొనసాగింపు

ములుగు,జూలై24: ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో.. బొగత జలపాతం కనువిందు చేస్తోంది. అయితే.. బొగత జలపాతం ఉన్న ములుగు అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జలపాత సందర్శన సురక్షితం కాదని అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరించారు. బొగత జలపాతం దగ్గరకు రావొద్దని సూచించారు. జులై 26 వరకూ బొగత జలపాత సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించారు. బొగత జలపాతం సందర్శనపై తాత్కాలిక నిషేధం విధించిన అటవీ శాఖ అధికారులు ముత్యాలధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణపురంలో ఉన్న జలపాతాల సందర్శనపై శాశ్వత నిషేధం విధించడం గమనార్హం.బొగత జలపాతం వరంగల్ నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాజేడు మండల పరిధిలో ములుగు పట్టణానికి 90 కిలోమీటర్ల దూరంలో బొగత జలపాతం ఉంది. అయితే.. కాస్త వర్షాలు తగ్గాక జలపాతం అందాలను చూసేందుకు వెళ్లడం మంచిదని అన్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను వాతావరణ శాఖ ఇంకా హై అలర్ట్‌లోనే పెట్టింది. ఆ రెండు జిల్లాల్లో గురువారం కూడా అతిభారీ వర్షాలు కురిసాయి. ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, పరిస్థితులను బట్టి అది రెడ్ అలర్ట్ కిందకూ మారే అవకాశాలూ లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో ములుగు జిల్లా అతలాకుతలమైంది. బుధవారం ఉదయం 8.30 వరకే ములుగు జిల్లా వెంకటాపురంలో 25.5 సెంటీ-మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. అదే జిల్లా ఏటూరు నాగారంలో 18.5, మంగపేటలో 15.9, ఆలుబాకలో 14.9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. బుధవారం ఉదయం నుంచి కూడా అత్యంత భారీ వర్షాలు కురిశాయి.బుధవారం ఉదయం 8.30 నుంచి రాత్రి వరకు అక్కడ 21.5 సెంటీ-మీటర్ల వర్షపాతం రికార్డు అయింది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 23.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా మంగపేటలో 12 సెం.మీ, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రవీంద్ర నగర్‌లో 10.7, ములుగు జిల్లా ఏటూరు నాగారంలో 10.5, ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 10.2, ములుగు జిల్లా ఆలుబాకలో 10.1, కరీంనగర్ లో 9.3, గంగిపల్లిలో 7.5, భద్రాద్రి జిల్లా మణుగూరులో 7 సెంటీ-మీటర్ల చొప్పున వర్షం పడింది.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

హైదరాబాద్,జూలై24: మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది. గత విచారణలో హాజరుకాలేక పోవడంతో మంత్రి సీతక్క గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్‌బిడబ్ల్యూను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పీక్స్ -టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగుల ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

# లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-24 అక్షరం న్యూస్**

సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.లిప్రభుత్వ ఆసుపత్రి లోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి,నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు , నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటి ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపర్డెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి హాస్పిటల్ ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్



**మహబూబాబాద్/కేసముద్రం/జూలై 24/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాంతి హాస్పిటల్ ని గురువారం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన మహబూబాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి సుదూర ప్రాంతాల నుంచి వైద్య నిమిత్తం వచ్చే నిరుపేద వారికి అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని, సామాజిక సేవ సాటి మనిషికి సహాయం చేసే అత్యంత గౌరవప్రదమైన వైద్య వృత్తిలో మరింత అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే కి హాస్పటల్ యాజమాన్యం శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్,బండారు దయాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్,జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 24/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన,ఎస్సీ బాలుర హాస్టల్ ను మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్ రూమ్,కిచెన్,త్రాగునీటిని,టాయిలెట్,తదితర వాటిని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు.ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్,బండారు దయాకర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి సుభాష్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 అక్షరం న్యూస్**
భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి విద్యార్థులకు చదివింది అర్థం చేసుకునే సామర్థ్యం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు. ఆదివారం నాటికి ప్రతి దరఖాస్తుకు నోటీస్ జనరేట్ చేయాలని, ప్రతి రోజూ కనీసం 20 దరఖాస్తులు డిస్పోజ్ చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజయ్య, ఏ.ఎం.ఓ పి.ఎం షేక్ , హెడ్ మాస్టర్ మనోహర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ త్రాగు నీటి సరఫరా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆగస్టు నెలాఖరు నాటికి వాటర్ ట్యాంకర్ ల్యాడర్ పనులు పూర్తి**

**నీటి లీకేజీలను క్షేత్ర స్థాయిలో సత్వరమే పరిష్కరించాలి**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో త్రాగు నీటి సరఫరా పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 23 అక్షరం**
పెండింగ్ త్రాగు నీటి సరఫరా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.గుంజపడుగు, పుట్టపాక, కమాన్ పూర్, గుండారం, నాగారం, పెంచికల్ పేట, రామగిరి , మస్యాల, బేగంపేట , రత్నా పూర్, కల్వచర్ల, పెద్దరాజ్ పల్లి, ఓదెల , గొల్లపల్లి ప్రాంతంలో పెండింగ్ మిషన్ భగీరథ ఇంట్రా పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెండింగ్ మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా చిన్న చిన్న పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాంట్రాక్టర్ లను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ పనులు చేయాలని, క్షేత్ర స్థాయిలో పనులు పూర్తి చేసేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.జిల్లాలో అవసరమైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ నిబంధన ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వాటర్ ట్యాంకర్ మరమ్మత్తులు, ల్యాడర్స్ నిర్మాణానికి 92 లక్షల మంజూరు చేయడం జరిగిందని, జిపి నుంచి తీర్మానం తీసుకుని ఆ పనులను ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి ఇన్ ఫ్రా పనులు ఉండకుండా త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో త్రాగునీటి సరఫరా నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. వానా కాలంలో నీటి లీకేజీలకు త్వరగా క్షేత్రస్థాయి సిబ్బంది స్పందించాలని, నీటి నాణ్యతలు ఎటువంటి ఇబ్బందులు రావడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో ఎక్కడ కలుషిత త్రాగునీరు వస్తుంది, నీటి లీకేజీ జరుగుతుంది అనే మాట వినపడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జి.పి.ఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిపిఓ , లైసెన్స్ సర్వేయర్ పరీక్షల నిర్వహణ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 23 అక్షరం న్యూస్!**
జి.పి.ఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం జిపిఓ , లైసెన్స్ సర్వేయర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి లైసెన్స్ సర్వేయర్ పరీక్ష ప్రశ్న పత్రాల జిల్లా కేంద్రం నుంచి మంథని జేఎన్టియూ పరీక్ష కేంద్రానికి ఎస్కార్ట్ తో తరలించాలని అన్నారు. ఆదివారం థియరీ పరీక్ష ఉంటుందని, మంగళవారం, బుధవారం ఫీల్డ్ టెస్ట్ ఉంటుందని అన్నారు. థియరీ సమాధాన పత్రాలను హైదరాబాద్ జేఎన్టియూ కు తరలించాల్సి ఉంటుందని అన్నారు.జి.పి.ఓ పరీక్షను మన జిల్లాలో 29 మంది అభ్యర్థులు రాస్తున్నారని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారం పరీక్ష జరిగిన రోజే సమాధాన పత్రాలను జే.ఎన్.టి.యూ కు అందించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సకల శుభాల శ్రావణం

**- ప్రతి రోజూ పావనం.. నేటి నుంచి శ్రావణ మాసం**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్)**
శ్రావణమాసం నేటి నుంచి ప్రారంభం కానుంది. నెల రోజులపాటు భగవన్నామ స్మరణలతో తెలుగు లోగిళ్లు మారు మోగనున్నాయి. నోములు, వ్రతా లు, పూజలు, ఉపవాసాలతో మహిళలు తమ భక్తి ప్రవ త్తులను చాటనున్నారువివాహాది శుభాకార్యాలు ..వివాహాది శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన మాసంగా భావించే శ్రావణ మాసం లోనే పెళ్లిళ్ల సందడి తిరిగి మొదలుకానుంది. భాద్రపద మాసం మినహా నవంబర్ వరకు వరుసగా శుభ ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈసారి పెళ్లిళ్లకు చాలా మంచి సమయం లభించడంతో, ఇప్పటికే చాలామంది వివాహ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.మహిళలకు వరప్రదాయని..శ్రావణ మాసం మహిళలకు వరప్రదాయినిగా పురాణేతిహాసాలు పేర్కొంటున్నాయి. ఈ మాసం రాకకోసం మహిళలు ఎదురుచూస్తారనడంలో అతిశయోక్తి లేదు. నేడు మొదటి శుక్రవారం నుంచి ప్రతీ శుక్రవారం మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతాలను ఆచరిస్తారు. సంతాన, సౌభాగ్యాల కోసం ప్రతీ మంగళవారం తమ ఇళ్ల వద్ద అమ్మవారిని పసుపుతో అలంకరించి మంగళగౌరీ వ్రతం ఆచరిస్తారు. మొలకలతో కూడిన పప్పు ?ధాన్యాలను వాయినంగా సమర్పిస్తారు. వచ్చే రెండో శుక్రవారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ వారాన్నే వరలక్ష్మీ వ్రతంగా ఆచరిస్తారుఈ మాసంలో అన్నీ పండుగలే..నాగుల పంచమి. మంగళ గౌరీవ్రతం, రాఖీ పౌర్ణమి, వరలక్ష్మీ వ్రతం, శ్రావణ సోమవారం, శ్రీకృష్ణ జన్మాష్టమి, సంకట హర చతుర్థి, పోలాల అమావాస్య ఈ శ్రావణమాసంలో ప్రాచుర్యం పొందిన పర్వదినాలుప్రతి వారము పవిత్రమయిందే.. శ్రావణంలో వ్రతం లేని రోజు లేదు. ప్రతి వారమూ పవిత్రమైందే. ప్రతి తిథి విశేషమైందే. ఆధ్యాత్మిక చైతన్యంతో లౌకిక జీవనాన్ని సంస్కరించుకునే పవిత్ర మాసం ఇది. వరలక్ష్మి వత్రం, మంగళగౌరి వ్రతం, శ్రావణ మాస వ్రతం, శివ వ్రతం, జీవంతికాదేవీ వ్రతం, నారసింహ వ్రతం, ఆంజనేయ వ్రతం.. ఇలా వివిధ తిథి, వారాల్లో నెల పొడవునా నిత్యం ఏదో ఒక వ్రతం ఉంటుంది.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ.26000 తగ్గకుండా చెల్లించాలి

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు.**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి లో దాదాపు ముప్పై వేల కు పైగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటన లో తెలిపారు. సింగరేణి లో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిచిన తరువాత సింగరేణి లో పని చేస్తున్న పర్మనెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం తో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సింగరేణి యాజమాన్యం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామిని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు కలవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై నాయకులు మంత్రి తో చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26000/- లకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, స్థానిక నిరుద్యోగులకు, నిర్వాసితులకు సింగరేణి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని, సింగరేణి లో హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించినారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మంత్రి కి వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ,రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య అఫ్రోజ్ ఖాన్, కె డబ్ల్యు క్రిస్టోఫర్, కే ప్రభాకర్, జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూర్కపల్లి ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )**
మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మీటాయి లు పంచిపెట్టారు. అనంతరం కెసిఆర్ కిట్టు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణను ప్రపంచంలో అగ్రభాగాన నిలబెట్టిన ఘనత కేటీఆర్ దేనని తెలిపారు. తెలంగాణను ఐటీ రంగంలో దేశం గర్వించేలా తీర్చిదిద్దారన్నారు..ఈ కార్యక్రమంలో లో గ్రామ శాఖ అధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ గౌడ్, కాశోల్లా దుర్గాప్రసాద్,నగునూరి చందు, నగునూరి దుర్గ ప్రసాద్,రొడ్డ దేవదాస్, కర్రోళ్ల బాలయ్య, జెల్ల భూమయ్య, జోగెల్లి రాజనర్సు,మల్లేష్, ప్రవీణ్, రాజయ్య సభ్యులు నగునూరి చరణ్, ఎరుపుల సాయి తేజ, శివాని వివేక్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# గూడూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై 24(అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్ గారికి శుభాకాంక్షలు తెలిపి "గిఫ్ట్ ఏ స్మైల్" లో భాగంగా తల్లి బిడ్డలకు కేసీఆర్ కిట్లను బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందచేశారు. తెలంగాణ భవిష్యత్ నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.తెలంగాణకు భవిష్యత్ ఆశాకిరణం,కెసిఆర్ ప్రభుత్వం లో మంత్రి గా తెలంగాణ బ్రాండ్ ని విశ్వవ్యాప్తం భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలు మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు వారికి శక్తిని ప్రార్థిస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్. బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్. పార్టీ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ .యూత్ ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ కళ్యాణ్. కేటీఆర్ సేన మండల సంయుక్త కార్యదర్శి కోడూరి మనీష్. కేటీఆర్ సేన గ్రామ ఉపాధ్యక్షులు చెరుకు మహేష్. నాయకులు కాసులువదా శ్రీనివాస్. వసంత్ చెక్కపెల్లి ఆంజనేయులు .చెరుకు సతీష్. జాంపెల్లి నితిన్ చెక్కపెల్లి హారీష్.పార్టీ కుటుంబ సభ్యులు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 24:**



ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుర్రం వేణు(29) కొత్త ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు అప్పు చేశాడు. ఇట్టి అప్పు తీర్చే విషయంలో భార్యభర్తల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. దీంతో తీవ్ర మనోవేదనకు గురై బుధవారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే 108లో జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య కల్పన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# గంగిపల్లిలో ఘనంగాద కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, మానకొండూర్ జూలై 24 (అక్షరం న్యూస్)**

మానకొండూర్ మండలం గంగిపల్లిలో బిఆర్ఎస్ నాయకులు మూల కరుణాకర్ గౌడ్ ఆద్వర్యంలో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పుట్టినరోజు వేడుకలను గులాబీ శ్రేణులతో కలిసి కరుణాకర్ గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు కేకు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎంఏవై సర్వేను త్వరగా పూర్తి చేయాలి

## - జడ్పీ సీఈవో మాధురి షా



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)జూలై 24:**

మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజనసర్వేను త్వరగా పూర్తి చేయాలని జడ్పీ సిఈవో మాధురి షా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంను ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించి, కార్యాలయం గదులతో పాటు అధికారుల పని తీరును పరిశీలిం చారు. ఈ సందర్భంగా సిఈవో మాధురి షా మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం వరకు పిఎంఏవై సర్వేను పూర్తి చేయాలని ఎంపిడివో. ఎంపివోతో పాటు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీ నివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలి

## నిబద్ధత, క్రమశిక్షణ, అనుభవంతో విధి నిర్వహణ చేయాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణ తో పనిచేయాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్. పోలీస్ అధికారులకు సూచించారు.నేర సమీక్ష లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గారు ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ద పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన ఇష్యూ లలో ఎవ్వరిని పోలీస్ స్టేషన్ కు పిలిపించకూడదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేపించాలి. ఈ సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రాఫి అప్లోడ్ చేయాలి. అప్పుడు అవి నేరా దర్యాప్తు మరియు నిందితుల పై నేరా నిరూపణ లో బలమైన సాక్ష్యం అవుతుంది దానిని మార్చే అవకాశం ఎవ్వరికి ఉండదు అన్నారు. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి, ప్రజలకు అందుబాటులో ఉంటూ విషబుల్ గా ఉంటాం, ఆ ప్రాంతం లో ఉన్న సమస్యలు తెలుస్తాయి. కొత్త విషయాలు తెలుస్తాయి, సమస్యలు ముందే తెలిస్తే నేరం జరగకుండా , సమస్య పెద్దగా అవ్వకుండా ముందస్తు చర్యలు చేయవచ్చు.రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాలి. ప్రతి గ్రామం లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలి. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గ్రామం, కాలని, ముఖ్య ప్రదేశాలు, సమస్యత్మకంగా ఉన్న గ్రామలు, వ్యక్తుల, ప్రజాప్రతినిధులు, జనాభా, అన్ని వివరాలు అందరికి తెలిసి ఉండాలి.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సీనియర్ పోలీస్ అధికారులు, సిబ్బంది అనుభవాలాను తెలుసుకోవడం, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను మెరుగు పరుచుకోవడం, ఏదైనా సమస్య సమయంలో ఎలా ప్రవర్తించాలి, ఎలా కంట్రోల్ చేయాలి నూతన అధికారులకు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలిట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు.చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్ట్రక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# వెల్ది మోడల్ స్కూల్ను సందర్శించిన రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్)జూలై 24:**

మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ను మోడల్ స్కూళ్ల రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ దుర్గ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రిన్సిపాల్ గదితో పాటు తరగతి గదులు. స్టోర్ రూమ్ , సైన్స్, కంప్యూటర్ ల్యాబ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన పలితాలు సాధించడా విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, రాజు, మల్లం శ్రీధర్, సౌజన్యప్రియ, రుద్రమదేవి. శ్రీను. విజయ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 24/అక్షరం న్యూస్ :-**



స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల లక్ష్మి సాయి గార్డెన్ లో బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా అధ్యక్షోపన్యాసంలో ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు బీజేపీని పట్ల సానుకులంగా ఉన్నారని, ప్రస్తుతం గ్రామలలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని అదే విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకుని పోవాలని,ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేసముద్రం మండల ప్రభారి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీజేపీ ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోనూ బలమైన శక్తిగా అవతరించిందని ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అన్ని స్థాయిల నేతలు కృషి చేయాలని ఆయన సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం మండలంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియ జేయా ల న్నారు. కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి సరిపోలిక గ్రాంట్లు లేకపోవడం వల్ల తెలంగాణ అంతటా అనేక పనులు నిలిచిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీలు మరియు ఇతర స్థానిక సంస్థలకు 15 వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన విధంగా ఎన్నికలు సకాలంలో జరిగినప్పుడే నిధులు అందుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ,కార్యకర్తల కష్టం ఎప్పుడూ మరచిపోదన్నారు అయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశమి చ్చారు. ఈసారి ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వండి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని ఆయన నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అధిక సంఖ్యలో మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ,సర్పంచ్ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వచ్చిం దని అన్నారు.

ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం ,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం కన్వీనర్ కొండపల్లి మహేందర్ రెడ్డి వందన సమర్పణ చేయగా. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి,బోనగిరి ఉపేందర్,గాంతి వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షుల,శక్తి కేంద్ర ఇంచార్జ్ చెల్లగోల వెంకన్న,సింగంశెట్టి మధు, మల్యాల రాములు, బానోత్ సంపత్,జాటోత్ రమేష్, కొంగరి రవీందర్ రెడ్డి,శ్రీనివాస చారి,బచ్చు లక్ష్మీనారాయణ, జాటోత్ గణేష్ సురేష్,గోపాల్ రెడ్డి, పూర్ణ కంటి భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చీకోడ్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-24(అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా కేటీఆర్ పంపించిన కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారుగొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.. నిండు నూరేండ్లు కేటీఆర్ సుఖ సంతోషాలతో దీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పడిగె ఆంజనేయులు, కొప్పు లక్ష్మణ్, గున్నాల నాగరాజు, బొమ్మెన ఆంజనేయులు, గున్నాల గణేష్ గౌడ్, కరెడ్ల మల్లారెడ్డి, పిట్ల ఎల్లం, కాంపెల్లి శ్రీనివాస్, బూస మల్లేష్, కోటగిరి దేవేందర్, ఆస సురేష్,కరెడ్ల యాదగిరి, పోగుల వెంకటరెడ్డి, అరేపల్లి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /బూర్గంపాడు మండలం /మోరంపల్లి బంజర.**



**అక్షరం న్యూస్ /జూలై 24:**
బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముస్తాబాద్ కేటీఆర్ జన్మదిన వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.స్థానిక శివ కేశవ ఆలయంలో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ కింద కెసిఆర్ కిట్టు లను అందచేసారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ : యువనేత నడవడిక, నాయకత్వ పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని , అన్ని వర్గాల అభ్యున్నతికి కేటీఆర్ అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా నిలపడంలో విశేష కృషి చేసిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మరింత మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలన్నారు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, ఐటి, పురపాలక సంఘం మంత్రిగా కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. పలు శాఖల మంత్రిగా ఉండి ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. తెలంగాణ ను ప్రగతి పథంలో ముందుండి నడిపించారన్నారు పలువురు మాట్లాడుతూ.. పాలనలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండల నాయకులుఆయా గ్రామాలలో నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి-ఎస్ ఐ గణేష్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )**




వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తంగా ఉండాలని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు.చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు, ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు నది దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలంచడానికి పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎటువంటి సహాయం కావాలన్నా డాయల్ 100 కి లేదా స్థానిక పోలీస్ అధికారులకి ఫోన్ చేయాలని సూచించారు విద్యుత్ స్థంబాల వద్దకు, ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అంతర్గాం మండలంలో పల్లెబాట పర్యటన







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గురువారం పల్లెబాట కార్యక్రమం సందర్భంగ గ్రామాల్లో పర్యటించారు. ఆయనను మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతించారు.అంతర్గాం మండలం %-% ఆకేనపల్లి, ఎక్లస్పూర్, పొట్యాల, విస్సంపేట, మద్దిర్యాల గ్రామాల లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకుంటూ, “ఇది ప్రజా ప్రభుత్వం. ఏ సమస్య ఉన్నా నేరుగా నాకు చెప్పండి. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను,” అని తెలిపారు.అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టిలో ఉన్నదంతా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందడం అనే లక్ష్యమని, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల రూపకల్పనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, మండల అధ్యక్షులు, విభాగాల నాయకులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీలో పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

**సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి (ఐపీఎస్) కు వినతి పత్రం**

**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి**



పాపిరెడ్డి కాలనీ, సందయ్య నగర్, రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప సురభి కాలనీ తదితర ప్రాంతాలలో సుమారు 40 వేల పైచిలుకు జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ మద్యపానం, గంజాయి మాదక ద్వ్యాల వినియోగం ఎక్కువగా జరుగుతూ ఉన్నది. అందువలన రాత్రి వేళల్లో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతూ ఉండడమే కాకుండా ముఖ్యంగా యువత చెడుదారులు పట్టుచున్నది. సామాన్య ప్రజానీకం అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తూ ఉంది. ఈ ప్రాంతంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాలవారు నివసించు చున్నారు. కావున శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని సక్రమ, సత్వర, సానుకూల చర్యలు చేపట్టి పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయగలరని సైబరాబాదు పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి కి శేరిలింగంపల్లి మునిసిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విజ్ఞాపన పత్రం సమర్పించారు.

## కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే పరిష్కారం.... మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
నగరంలో కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే పరిష్కారమని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గోదావరి ఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చంద్ర శేఖర్ నగర్ లో చెత్త జమయ్యే ప్రాంతాలను పరి శుభ్రం చేసి ముగ్గులు వేసి పరిసర ప్రాంతాల ప్రజలకు బయట చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని అవగాహన కల్పించారు. హనుమాన్ నగర్ లోనూ ఇంటింటికీ తిరుగుతూ తడి చెత్త ,పొడి చెత్త వేరు చేయడం , చెత్త రీ సైకిలింగ్ పై అవగాహన కల్పించారు. మల్లిఖార్జున్ నగర్ లో పెద్ద కాలువ లో పూడిక తొలగించే పనులు చేపట్టారు. కె సి ఆర్ కాలనీ లో పిచ్చి చెట్లు , తుప్పలు తొలగించారు .వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి ఇ. షాభాజ్ , ఎ ఇ తేజస్విని , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ , అధ్యాపకులు మంథని శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, మెప్మా సి ఓ ఊర్మిళ , వార్డు అధికారులు , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన..గుర్ల తిరుమలేష్



**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి**
కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గుర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తిరుమలేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబ సభ్యులే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నదే మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచన అని ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి కేటీఆర్ శ్రీకారం చుట్టారని ఎందరో కుటుంబాలకు కేటీఆర్ సహకారం అందించారని కేటీఆర్ అభిమానిగా ఉద్యమకారుడుగా సంవత్సరాల నుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేటీఆర్ బాధ్యతలు చేపడతారని తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పార్టీతోనే సుభిక్షంగా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని హైడ్రో పేరుతో లక్షల కోట్లు దోచుకుని నిరుపేదల సొంతింటి కలను వారి ఆశలను వారి జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు వస్తాయని కేటీఆర్ కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తిరుమలేస్ అన్నారు, కార్యక్రమంలో పట్లోళ్ల నరసింహారెడ్డి రాపోలు రాజశేఖర్ మార్తా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ జన్మదినం సందర్భంగా రెయిన్ కవర్స్ పంపిణీ

### చేసిన రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటిఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల గుడిసెలలో నివసిస్తు వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న పేదలకు తనవంతు సహాయంగా రెయిన్ కవర్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -24(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల పరిధిలోని గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకానికి సంబంధించి శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లచ్చాలు ఒక ప్రకటన లో తెలిపారు 01-.04.2024 నుంచి 31.03.2025 వరకు జరిగిన ఉపాధి పనులపై 18.07.2025 నుంచి 24.07.2025 వరకు ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించామని, ఈ తనిఖీలో గుర్తించిన అంశాలను సామాజిక తనిఖీ ప్రజావేదిక ద్వారా బహిర్గతం చేయనున్నట్లు వివరించారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రామగిరి( పెద్దపల్లి జిల్లా) జూలై 24 అక్షరం న్యూస్**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్జి 3 ఉపాధ్యక్షులు సాంబయ్య ఆధ్వర్యంలో ఒసీపీ టు, ఏ ఎల్ పి గనులలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సింగరేణి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ.. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రిగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యాలను ఎండగడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మరియు దాని అనుబంధ సంస్త అయిన టీబీజీక్స్ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని సాగిస్తున్నారన్నారు. ప్రజా నాయకుడైనా కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓసిపి టు నుండి దేవ శ్రీనివాస్, చిప్ప సురేష్, గండి శ్రీనివాస్, కుమ్మరి కుంట వెంకటేష్, దాసరి మల్లేష్, లక్ష్మీ నరేష్, కే తిరుపతి, రమేష్, ఏ ఎల్ పి గనిలో వివి గౌడ్, క్రాంతి యాదవ్, ఉషాల శేఖర్, కే సురేష్, గట్టు శ్రీను, చిరంజీవి, కె వెంకటేష్, రాజేష్, రేళ్ళ సందీప్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజినెస్




## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్..
### ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే

మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ.1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది.ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీటీడీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది.సీబీటీడీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్ -3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది.



## దిగొచ్చిన పసిడి..


బంగారం.. భారతీయ సంప్రదాయంలో ఒక భాగం. పండగలు, పెళ్లిళ్లకు ఎంతో కొంత పసిడి కొనుగోలు చేయడం మనోళ్ల ఆనవాయితీ. ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకున్న పసిడి ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం ఒక్క రోజు తులం బంగారం రూ. 2,300 తగ్గింది.

బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి.చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు.

కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళ్లు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ చైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు.బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి.. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాధ్యతల్లో బందీ!



కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది.ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.



## నడకే దివ్యౌషధం

జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు.గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది.ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది.కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు.నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయులూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.

## పెసర ఉప్మా బైట్స్

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి.



పెసర ఉప్మా బైట్స్
కావలసిన పదార్థాలు
ఉప్మారవ్వ: కప్పు
పెసర్లు: రెండు కప్పు
బియ్యం: అరకప్పు
జీలకర్ర: పావు స్పూను
అల్లం : చిన్న ముక్క
పచ్చిమిరపకాయలు: రెండు
పోపు గింజలు: స్పూను
నూనె: టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి.ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!

# ఎరుపెక్కిన గూడెం వీధులు











- **దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి**
- **ప్రజా ఉద్యమానికి నా జీవితం అంకితం**
- **కొత్తగూడెం గొంతుకనవుతా**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**
- **కూనంనేని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 24 జులై/ అక్షరం న్యూస్ : దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు

అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకు

నివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు నా పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని,తనపై నమ్మకంతో ఎంఎల్ఎస్ఐగా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేద్రమోడి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తిప్పికొట్టాలన్నారు. మోడిపాలకు వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చినసమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసనతెలిపారని చెప్పారు. ఓట్ల రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించేవారిని జైళ్లలో పెడుతూ ఇడి, సిబిసిఐడి పేరిట దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో అతితక్కువ శాతం ఓట్లు వచ్చిన వారేపాలిస్తున్నారని, ఎన్నికల్లో దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కించి దాని ప్రకారమే పదవులు ఇవ్వాలన్నారు. కొత్తగూడెం పూర్తిగా పారిశ్రామిక ప్రాంతమని, ఇక్కడి అనేక మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారని, కార్మికుల శ్రేయస్సుకు కమ్యూనిస్టు పార్టీకట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగుమమైందన్నారు. కాలనీలు,తండాలు, బస్తీల్లో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామని, అందుకు పనులు కూడా సాగుతున్నాయన్నారు. పలు రకాల నిధులను తెప్పించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో జరగబోయే కార్పోరేషన్ఎన్నికల్లో సిపిఐ పార్టీని అగ్రభాగాన నిలిపి కొత్తగూడెంలో ఎర్రజెండాను మరోసారి ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. సిపిఐ పోరాటాల ఫలితంగా 1 లక్ష 50 వేల ఎకరాలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, ఎంతో కాలంగాఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కలను త్వరలో నెరవేరుస్తామని, ఇప్పటికే స్థల సమీకరణ జరిగినందున దానినివీలైన పద్ధతిలో ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిజానికి అంతంలేదని, ఎర్రజెండా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటుందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టుఉద్యమం చిరస్మరణీయంగా ఉందని, రాబోయే వందేళ్లపాటు పేదల పక్షానే పోరాటాలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికలసమరానికి ప్రతీ కమ్యూనిస్టు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంమలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గడ్డం రాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్,మునిగడప పద్మ, ధర్మరాజు, నెరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ హుస్సేన్ సింగరేణి ప్రాంతానికి గర్వకారణం

**జాతీయ అవార్డు గ్రహీత కాశీ హుస్సేన్ సన్మాన సభలో రజాక్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 24 జూలై /అక్షరం న్యూస్:**

విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ అవార్డ్స్ కార్యక్రమంలో కొత్తగూడెంకు చెందిన పేదపాటి కాశీ హుస్సే న్ నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డును సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా అందు కున్నారు. ఈసందర్భంగా నాయకులు ఐ ఎన్ టి యు సి గౌస్ ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ పాల్గొని అవార్డు గెలుపొందిన కాశీ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ..కాశీ హుస్సేన్ జాతీయస్థాయిలో అవార్డు సాధించడం ఎంతో గొప్ప విషయం సింగరేణి కార్మిక వాడ నివాసి అయిన కాశి హుస్సేన్ కార్మిక వాడ అయిన కొత్తగూడెం కరాటే శిక్షణ లో గత 35 సంవత్సరాల నుండి ఎన్నో వేలమందికి శిక్షణ ఇచ్చిఎంతోమందిని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దిన కాశీ హుస్సేన్ జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం ఆయన పట్టుదల, కృషికి నిదర్శనం అని,ఇలాగే శిక్షణలు ఇస్తూ మరి ఎందరినో మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రజాక్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెహమాన్ అలీ, దుర్గా సింగ్, రామకృష్ణ, దుర్గాప్రసాద్, నిహారిక, రాజ్ కొమురయ్య, నరేష్, గోవర్ధన్, నర్సింగరావు,నాగమోహన్,ఆదినారాయణ, బిచ్చు,సత్యనారాయణ,మోహనరావు,దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు

## శనివారం దిశా సర్వసభ్య సమావేశం. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 జులై/ అక్షరం న్యూస్ : శనివారం 26వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగ నున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 24 జూలై / అక్షరం న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు..

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం లీగల్/ 24 జులై/ అక్షరం న్యూస్ : హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గండుగులపల్లికి చెందిన వట్టి నాగేశ్వరరావు తన ఏకైక కుమార్తె వెంకటలక్ష్మి సుధా ను మంగపేట మండలం, తిమ్మంపేట కు చెందిన బత్తుల సాంబయ్య కుమారుడగు శ్రీనివాస్ ఏ శ్రీనుకు (ప్రస్తుత నివాసము సుందరయ్య నగర్ మణుగూరు )ఇచ్చి 16 సంవత్సరాల క్రితం కట్న కానుక లిచ్చి వివాహం జరిపించినారని ప్రస్తుతం వారికి ఒక కుమారుడు బత్తుల కార్తీక్ 15 సం! ఉన్నాడని తన కూతురు వివాహం జరిగిన రెండు సంవత్సరంల నుండి బత్తుల శ్రీనివాసు అతని అక్క కుక్కునూరి సావిత్రి ఇద్దరు కలిసి పెళ్ళపుడు ఇచ్చిన రెండు ఎకరాల భూమిని అమ్మి డబ్బులు తేవాలని తన కూతురు వెంకటలక్ష్మి పై గొడవ పడి తిట్టి కొట్టి చిత్రహింసలు పెట్టే వారని వారు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక చాలా సార్లు తన ఇంటికి వచ్చి చెప్పగా సర్ది చెప్పి పంపించే వాడానీ ఒకసారి వెంకట్ లక్ష్మిని కొట్టి చేయి విరగొట్టి ఇంటికి పంపించగా దమ్మపేట పోలీస్ స్టేషన్లో బత్తుల శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత , మంచిగా చూసుకుంటామని కాపురానికి తీసుకెళ్లాడు అతని ప్రవర్తన లో మార్పు రాలేదు. జూలాయగా తిరుగుతూ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని అనుమానించి ఇంటికి పంపించేవాడు .అప్పుడు తన కూతురు తన మనవడు కార్తీక్ 8 నెలలు తన ఇంటి వద్ద ఉన్నారూ. తర్వాత శ్రీనివాసు పెద్ద మనుషుల తరపున వారి పెద్ద శ్రీనివాసు పెద్ద మనుషులు తుమ్మల శేషు, ఎర్ర వసంతం, భట్టుల కుమార్ , హనుమంతరావు ల సమక్షంలో మంచిగా చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకెళ్లాడు. కొద్దిరోజులు మంచిగానే ఉండి తన అల్లుడగు శ్రీనివాస్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తన కూతురు వెంకటలక్ష్మి అనుమానించి వేధించేవాడు. తన కూతుర్ని వదిలించుకోవాలని 2020 సెప్టెంబర్ 10 న గొడవపడి నిన్ను చంపితే గాని నేను ప్రశాంతంగా ఉండలేను అని తన మనవడు కార్తీక్ ముందే గొడవ పడినాడు. అదే తెల్లవారి 11 సెప్టెంబర్ 2020 తెల్లవారుజామున 5:30 కు తన కూతుర్ని చంపాలని ఉద్దేశ్యంతో ఇంటిలోని పొడవైన కత్తితో గొంతు పై రెండు మూడు సార్లు మెడపై కొట్టగా తన కూతురు మంచంపైనే రక్తమడుగులో చనిపోయి ఉన్నదని చుట్టుపక్కల వారు తన మనవడు కార్తీక్ ఫోన్ చేయగా మణుగూరు పోలీసు వారికి 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం . ఏ.షుకూర్ కేసు నమోదు చేసుకొనగా ఆర్. భాను ప్రకాష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు అనంతరం 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించిన అనంతరం, ఇరుపక్షాల వాదం వాదనలు విని ఈరోజు బత్తుల శ్రీనివాస్ ఏ శీను పై నే రుజువు కాగా, 498(%ూ%) ప్రకారము మూడు సంవత్సరములు కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా మరియు, 302 భారత శిక్షాస్మృతి ప్రకారము జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని పేర్కొన్నారు. కుక్కునూరు సరితను నిర్దోషిగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్, లైజన్ ఆఫీసర్ ఏన్. వీరబాబు ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి. అశోక్ లు సహకరించారు.




## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 జూలై /అక్షరం న్యూస్: బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





## ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 24 జూలై /అక్షరం న్యూస్:
రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు మరియు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపి వైపు ప్రజల చూపు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



చొప్పదండి /కరీంనగర్ జులై 24 (అక్షరం న్యూస్)
కాంగ్రెస్ టిఆర్ఎస్ అసమర్థ విధానాలతో విసిగిపోయిన ప్రజలు స్థానిక సంస్థల్లో నీతివంతమైన పాలన కోసం బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, దీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని ఒక సమావేశ మందిరం లో బిజెపి చొప్పదండి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాపు (కార్యశాల ) లో ఆయన మాట్లాడుతూ 2019 లో చొప్పదండిలో కాంగ్రెస్ కు ఒక ఎంపిటిసి స్థానం టిఆర్ఎస్ కు రెండు ఎంపీటీసీ స్థానాలు బిజెపికి నాలుగు ఎంపీటీసీ స్థానాలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేషమైనటువంటి సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశారని రిజర్వేషన్లు ఏది వచ్చినప్పటికీ కమలం పువ్వు గుర్తును గెలిపించడానికి కార్యకర్తలు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన ఉద్భోదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీలో పూర్తిగా విఫలమైందని మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తానని , వ్యవసాయ కూలీలకు 12000 వంటి అనేక హామీలు 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని భవిష్యత్తులో కూడా ఏ ఒక్క హామీ అమలు చేసే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని ప్రజలు కాంగ్రెస్ పై విశ్వాసం కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.

గ్రామ పంచాయతీలకు కేవలంకేంద్ర ప్రభుత్వం తప్ప గత టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నిధులు ఇచ్చేటువంటి పరిస్థితులు లేదని, కరీంనగర్ పార్లమెంటు నుంచి కేంద్రమంత్రి ఉన్నందున గతంలో కన్నా మిన్నగా నిధులు వస్తాయని పార్టీ నిధులతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమలాపూర్ మాజీ ఎంపీటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ , తాజా మాజీ సర్పంచులు గుంట రవి , తిరుపతిరెడ్డి, గుడిపాట సురేష్, స్థానిక సంస్థల జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, సీనియర్ నాయకులు మొగిలి సారయ్య, కిట్టు గౌడ్,తోట కోటేష్, ఊకంటీ నరసింహారెడ్డి , మొహమ్మద్ రఫీ, మల్లారెడ్డి, సంపత్, తాటికొండ కుమార్, పెద్ది వీరేశం, ముద్దం చందు, ఎడ్ల సురేష్, వెంకటేష్, దయ్యాల శేఖర్, కుక్కల అంజయ్య, ధామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, మహేష్, శంకర్, రాజేందర్, విటల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 200 కోట్ల మహిళలు ఉచిత బస్ ప్రయాణం

**-తెలంగాలో 6,680 కోట్ల రూపాయల విలువైన**

**-200 కోట్ల మహిళా ఉచిత బస్ ప్రయాణం**

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**






చొప్పదండి/ కరీంనగర్,జులై 24 (అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు 6,680 కోట్ల రూపాయల విలువైన 200 కోట్ల మహిళా ఉచిత బస్ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అయినారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్ లలో ఉచితంగా ప్రయాణం కల్పించామన్నారు. మహిళల ఉచిత బస్ ప్రయాణ సేవలను కేటీఆర్, హరీష్ రావు లు జీర్ణించుకుంటలేరని, ఇంటి ఆడబిడ్డను గౌరవించని వారినుండి అంతకన్నా ఎక్కువగా ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. మహిళలు ,విద్యార్థులు ఉచిత బస్సులను విద్యా, ఉద్యోగాలు, జీవనోపాధి, దైవ దర్శనాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 6,700 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉచిత బస్ ప్రయాణం కోసం విడుదల చేశామని రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమమే ప్రాధాన్యత అంశంగా పాలన అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా పలువురు మహిళలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసి డీఎమ్ శ్రీనివాస్, తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, మున్సిపల్ కమీషనర్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డు ప్రమాదం అంచున ప్రయాణం





ఓదెల /పెద్దపల్లి జూలై 24 (అక్షరం న్యూస్) గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి నూతనంగా నిర్మించిన రోడ్డు కోతకు గురైంది ప్రయాణికులకు ప్రమాదంగా మారింది స్థానిక వివరాల్లోకి వెళ్తే ఓదల నుండి కొలనురు పోయే ప్రధాన రహదారి ఈదుకుంటా సమీపంలో భారీ వర్షాలకు అధిక వరదనీరు రావడంతో నూతనంగా నిర్మాణం చేసిన రోడ్డు కోతకు గురి అయింది ఈ రోడ్డు వెంట నిత్యం వందలాది వాహనాలు వస్తూ వెళ్తూ ఉంటాయి రోడ్డు కోతకు గురి కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి దానిపై చర్యలు తీసుకోవాలని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఓదెల /పెద్దపల్లి జులై 24(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐ రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు స్వీట్లు పంపిణీ చేశారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం లో కేసీఆర్ సంక్షేమ పథకంలో భాగంగా పుట్టిన ప్రతి బిడ్డకు కేసిఆర్ కిట్టు ఇచ్చిన ప్రభుత్వ మాధవి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న పిల్లలకు కెసిఆర్ కిట్టు ఇవ్వడం మర్చిపోయిందని కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పటినుండి ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన ప్రతి బిడ్డకు కెసిఆర్ కిట్టు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం కళ్ళు తెరిచే దాకా ఈ పథకం మేమే కొనసాగిస్తామని హెచ్చరించారు అదేవిధంగా ఐకాన్ అంటే కేటీఆర్ అని ఐటీ రంగంలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించిన ప్రదాత కేటీఆర్ అని అన్నారు కేటీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఒక దిక్సూచి అని అంతటి మహానేత పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు రాష్ట్ర అభివృద్ధి కోసం మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని అన్నారు మరి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలకు మరిన్ని సేవలు చేసే భాగ్యం కలిగించే విధంగా భగవంతుడు చూడాలని కేటీఆర్ కుటుంబం కేటీఆర్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండి మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఒజ్జా శ్రీనివాస్ యాదవ్ పత్తి సమ్మిరెడ్డి పోతుగంటి రాజు గౌడ్ ఐ రెడ్డి కిషన్ రెడ్డి పలకల నరసింహారెడ్డి రాచర్ల కుమార్ బోడ కుంటి నరేష్ పోలోజు రమేష్ కంకిరెడ్డి సతీష్ జక్కుల మల్లయ్య చింత మొగిలి తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బొమ్మనపెల్లిలో దొంగల బీభత్సం

- **మూడు ఇళ్లల్లో చోరీ**
- **నగదు, బంగారం అపహరణ**
- **దొంగలను త్వరలోనే పట్టుకుంటాం, ఎస్సైసాయి కృష్ణ**



కరీంనగర్ /చిగురుమామిడి/జూలై 24 (అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో జూలై 23వ తేదీ బుధవారం రోజున అర్ధరాత్రి 24వ గురువారం ఉదయం కాలం మధ్యలో మూడు దొంగతనాలు చోటుచేసుకున్నాయని ఎస్ఐ సాయి కృష్ణ తెలిపారు.గ్రామానికి చెందిన కనపర్తి రవీంద్రచారికి చెందిన గోల్డ్ స్మిత్ షాప్‌లో తలుపు పగలగొట్టి సుమారు 4 తులాల బంగారం,వెండి అపహరించబడినట్లు గుర్తించామని,అదే గ్రామానికి చెందిన ల్యగల రాజేశ్వరి ఇంటిలో ఇంటి తాళాలు పగలగొట్టి సుమారు 2 తులాల బంగారం 30 తులాల వెండి దొంగిలించబడినట్టు బాధితులు తెలిపారని,మచ్చమల్ల బొండయ్య అనే మరో గ్రామస్తుడి ఇంటిలో కూడా దొంగలు సుమారు 3 గ్రాముల బంగారం,30 తులాల వెండి అపహరించినట్టు ఫిర్యాదు చేశారని అన్నారు.దొంగతనం సమాచారం అందుకున్న వెంటనే చిగురుమామిడి ఎస్సై సాయికృష్ణ సంఘటన స్థలాలను సందర్శించి,క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు.ఈ సందర్భంగా క్లూస్ టీమ్ గురువారం దొంగతనం జరిగిన ప్రదేశాలను పరిశీలించి వేలి ముద్రల ఆధారాల సేకరణను ప్రారంభించారని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని,దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

## విద్యార్థులకు షూస్, టై, బెల్టులు వితరణ

జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ),జూలై 24: మండలంలోని బాంజీపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన చెరుకు రమేష్ రూ.50 వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్, మాస్. టై. బెల్లులను అందజేయగా, జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు చెరుకు గౌరయ్య జ్ఞాపకార్థం అతని కుమారులు లింగవ మూర్తి విద్యాసాగర్ రూ.15 వేల విలువైన సౌండ్ బాక్స్, అంప్లిఫైర్ను అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో డిఈవో భోజన్న మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈవో రఘునందన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కన్న రాజశ్రీ, గౌరిగె రవి. పగిడిపల్లి కృష్ణ రచ్చ సోమనాద్, చెరుకు అంజయ్య, గైని రామచంద్రం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 24: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాడా సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర యు.ఎస్.పి.సి ప్రతినిధులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డీఏ, పిఆర్సీ వెంటనే విడుదల చేయాలని. అలాగే పదోన్నతులు, బదిలీలు త్వరగా చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడి వినతి పత్రాన్ని తహసీల్దార్ పణికిషోర్ కు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా సంఘం ప్రతినిధులు బాల్నే నాగభూషణం, యాదవరెడ్డి, దూడయ్య, అచ్చిరాం. కళింగం. శాగ నర్సయ్య, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, బుత్చూస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిని వదలొద్దు

### రిసిప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన



మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు– తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానక రమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు–. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.

## కాలికి గాయమైనప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్

ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కీపర్–బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుతమైన సాహసం చేశారు. కాలి బొటనవేలికి ఫ్రాక్చర్ అయ్యి, వాచిపోయినప్పటికీ, నొప్పిని భరిస్తూనే రెండో రోజు బ్యాటింగ్‌కు దిగాడు. అతని ఈ తెగువకు మైదానంలో ఉన్న ప్రేక్షకులు, కామెంటేటర్లు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి తమ గౌరవాన్ని చాటుకున్నారు. పంత్ క్రీజులోకి అడుగు పెడుతుండగా అభిమానులు భారీగా చప్పట్లు కొట్టడం, కేకలు వేయడం కనిపించింది. 27 ఏళ్ల పంత్ నిర్ణయాత్మక నాలుగో టెస్ట్ మొదటి రోజు క్రిస్ వోక్స్ వేసిన యార్కర్–లెంగ్త్ డెలివరీని రివర్స్ స్వీప్ చేసే ప్రయత్నంలో కాలి బొటనవేలికి బంతి తగిలింది. దీంతో తీవ్రమైన నొప్పికి గురై మైదానాన్ని వీడాడు. వెంటనే సాక్సులు, షూ తీయగా గాయం నుంచి రక్తం కారడం మొదలైంది. నొప్పి తీవ్రంగా ఉండటంతో అతన్ని గోల్ఫ్ కార్ట్ లో మైదానం నుండి తీసుకువెళ్లారు. ప్రాథమిక స్కానింగ్‌లో కాలి బొటనవేలికి మైనర్ కాంపౌండ్ ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతను కనీసం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు.అయితే, బీసీసీఐ అప్పటికే ఒక ప్రకటనలో పంత్ ఈ టెస్ట్ మిగిలిన రోజుల్లో వికెట్ కీపింగ్ చేయడని, ఆ బాధ్యతలను ధ్రువ్ జురెల్ స్వీకరిస్తాడని తెలియజేసింది. గాయం తీవ్రంగా ఉన్నప్పటికీ, జట్టు అవసరాల దృష్ట్యా పంత్ రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చే అవకాశాన్ని బీసీసీఐ పరిశీలించింది. పంత్ నొప్పితో నడుస్తున్నప్పటికీ, జట్టు కోసం క్రీజులో నిలబడాలనే అతని పట్టుదల నిజంగా ప్రశంసనీయం. ఈ గాయం కారణంగా అతను సిరీస్‌కు దూరం అయ్యే ప్రమాదం ఉందని కూడా వార్తలు వచ్చాయి.పంత్ గాయపడినప్పటికీ బ్యాటింగ్‌కు రావడాన్ని అందరూ అభినందించారు. అయితే, శార్దూల్ ఠాకూర్ కూడా తన 88 బంతుల్లో 41 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో అంతే ప్రశంసలు అందుకున్నాడు. రెండో రోజు ఆట ప్రారంభమైన తర్వాత జోఫ్రా ఆర్చర్ తన మొదటి ఓవర్‌లోనే రవీంద్ర జడేజాను 20 పరుగుల వద్ద ఔట్ చేయడంతో ఇంగ్లాండ్‌కు ఆత్మవిశ్వాసం పెరిగింది. కానీ, ఠాకూర్, వాషింగ్టన్ సుందర్ కలిసి ఇంగ్లాండ్ బౌలర్ల దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఠాకూర్ 41 పరుగుల వద్ద బెన్ డకెట్ కు స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

## ఆ ఐదుగురిని కాపాడండి

### మంత్రి తుమ్మల



ఖమ్మం /అక్షర (న్యూస్ జూలై) 24

జిల్లాలోని చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామం వద్ద చిక్కుకున్న ఐదుగురిని తక్షణమే కాపాడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం వర్షాల క్రమంలో ఆయా చిన్నమండవ వద్ద మున్నేరు వద్ద గుండ్ల సాలయ్య, మొండితోక పుల్లయ్య, గుండ్లవెంకటేశ్వర్లు, దరెల్లి శ్రీను, కుక్కల గోపిలు చిక్కుకోగా... వారిని కాపాడాలని జిల్లా అదనపుక లెక్టర్ పి.శ్రీనివారెడ్డిని, పోలీస్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎన్ఆర్‌డిఎఫ్ బందాలను తక్షణమే అక్కడికి పంపించాలని వారిని రక్షించాలని ఆదేశించారు.

### మంత్రి ఆదేశంతో రంగంలోకి బృందాలు

మంత్రి తుమ్మల గారి ఆదేశాల మేరకు ఆయా బందాలను వెంటనే వారిని కాపాడేందుకు బయల్దేరారు. మంత్రి తీసుకున్న చొరవతో అధికార యంత్రాంగం అప్రమత్తమై వారిని ఆయా ప్రాంతాలకు పంపించారు. మంత్రి ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం తక్షణమే ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను క్షేత్రస్థాయికి పంపించగా.. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలు చిక్కుకున్న ఐదుగురిని ఒడ్డుకు చేర్చారు. సంఘటన విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికార యంత్రాంగాన్ని ఆదేశించటంతో వారు తక్షణమే స్పందించి మున్నేరులో చిక్కుకున్న ఐదుగురిని కాపాడారు. దీంతో అక్కడున్న వారంతా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయటంతో వరదల్లో చిక్కుకున్న వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

### తుమ్మలకు ధన్యవాదాలు

సంఘటన తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయగా వారంతా క్షేమంగా ఒడ్డుకు చేరటంతో వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మంత్రి తుమ్మలకు, అధికార యంత్రాంగానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైరాలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహాసభకు తరలి వెళ్లిన తల్లాడ జర్నలిస్టులు..









జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి బహదూర్..

ఖమ్మం, / తల్లాడ, / జూలై, 24 / అక్షరం న్యూస్: – వైరాలో జరిగే టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా సభకు గురువారం తల్లాడలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బహదూర్, గౌరవాధ్యక్షులు టీకే ప్రసన్నన్ ప్రారంభించారు. తొలుత జర్నలిస్టులు తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. ఐజేయు నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీతో వైరాలో జరిగే సభలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు దాసరి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు, ఇటుకల చలపతి గౌడ్, ఇనపనూరి కుటుంబరావు, విసనపల్లి శ్రీనివాస్, పిరోజ్, కొత్తపల్లి విజయ్, గొల్లమందల ప్రేమ్ కుమార్, కంపాటి రవి, నారపోగు ప్రసాద్, బోనాసీ శ్రీనివాసరావు, గొడ్ల నరసింహారావు, వేము విజయ్, రేగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు

### ఆకట్టుకున్న పవన్ నటన




పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ–సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఢిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించుకోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ ఢిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం ఢిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు–గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు–, ద్వితీయార్థంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు– సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే

కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా–టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం.

# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

**దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్**



క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 ఆసియా కప్?పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్? వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్?లో బీసీసీఐ పెద్దలు ఆన్?లైన్?లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్?ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్? వేదికగా సెప్టెంబర్?లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు.ఇటీవల పాకిస్థాన్?తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా? అనే రేంజ్?లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్?తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబక్ ఈ ప్రచారాన్ని కొట్టి పడేశారు.తాజాగా ఆసియా కప్?పై క్లారిటీ వచ్చేసింది. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్?లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. %ూజజ% షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్?, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, %ఖూజు%, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్?లు నిర్వహించే ఛాన్స్ ఉంది.భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. %×జజ,ూజజ% లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.

# చిన్న సినిమా సైయారా ... పెద్ద విజయం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు-వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు-, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు- చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ-మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

## లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

**పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్**

డిఫరెంట్ క్యారెక్టర్లు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷-లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెరట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.

## అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్ ఎదురుచూపులు

భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే, చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృధా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది.కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర... మంత్రి తుమ్మల









- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి...
- మంత్రి పొంగులేటి
- ఉత్సాహపూరిత వాతావరణంలో ఐజెయు జిల్లా మహాసభ..
- హాజరైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రాంనారాయణ...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ / జూలై 24 / వైరా / అక్షరం న్యూస్ : -

సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని మీరందిస్తున్న సమాచారాన్ని నిరంతరం పరిశీలించి తగు సూచనలు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం సమాజహితం కోరాలని జర్నలిస్టుగా పనిచేసేందుకు దక్కిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి -వందలాది మంది జర్నలిస్టులు మహాసభకు తరలి వచ్చారు. మహాసభను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టు మిత్రులు నాకు అన్ని విధాలా సహాయ సహకరాలను అందించారన్నారు. దేశంలో నాలుగు ప్రధాన వ్యవస్థల్లో మీడియా ఒకటని అన్ని వ్యవస్థలు గాడి తప్పినట్లే మీడియా కూడా గాడి తప్పిందని నిబద్ధతతో పని చేసి తిరిగి వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేశానని మరో మారు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడతానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి -తీసుకెళ్తానన్నారు. ఐజెయు జర్నలిస్టు పక్షాన నిలబడి మరింత బలపడాలని తుమ్మల ఆకాంక్షించారు.

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి.. మంత్రి పొంగులేటి

జర్నలిస్టులు నేను అధికారంలో ఉన్నా లేకపోయినా నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి వెన్నంటి నిలిచారని వారి సమస్యలా -పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. -టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లు, హెల్త్ కార్డులకు సంబంధించి అతి త్వరలో పరిష్కారం చూపుతాననిచ -హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో జర్నలిస్టు సంఘాలతో కూర్చుని అక్రిడేషన్లకు సంబంధించి విధి విధానాలు -రూపొందిస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ల సమస్య పరిష్కరమైతే హెల్త్ కార్డుల సమస్య కూడా పరిష్కారమవుతుందన్నారు. -సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ప్రభుత్వానికి మరో ఆలోచన లేదన్నారు. గతంలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కొన్నారని అనేక ఇబ్బందులు పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో నిర్భయంగా వార్తలు రాసే స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టు ఇండ్ల స్థలాలు ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతుందని పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా సహించబోమని ఆయన తెలిపారు.



### హక్కులు, సంక్షేమం కోసం పోరాటం : విరాహత్ అలీ, రాంనారాయణ

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ఐజెయు పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ లు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా కొనసాగుతున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక హక్కులు సాధించిందని భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు పోరాడుతుందన్నారు. పాలకులు ఎవరైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, ఖమ్మం జిల్లాకు చెందిన యూనియన్ నాయకులు మైసా పాపారావు, నలజాల వెంకట్రావు, కనకం సైదులు, భూపాల్, మహేందర్, నారాయణ, శివానంద, సత్యనారాయణ, మురళి, పురుషోత్తం, శ్రీనివాస్, చారి, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పంత్ స్థానంలో ఇషాన్‌కు చోటు!

## పంత్‌కు 6 వారాల రెస్ట్..

ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న భారత్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరంకాగా పంత్ కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలిరోజు వోక్స్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని రివర్స్ స్వీప్ ఆడేందుకు విఫలయత్నం చేసి పంత్ గాయపడ్డాడు.బ్యాట్‌కు తగిలిన తర్వాత బంతి కుడి పాదానికి బలంగా తాకడంతో గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ టెస్టు సిరీస్‌లో పంత్ స్థానాన్ని ఇషాన్ కిషన్‌తో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి.బంతి పంత్? కాలుకు బలంగా తాకడంతో కాలు వాపు రావడంతోపాటు రక్త స్రావం కూడా జరిగింది. వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి పంత్ గాయాన్ని పరిశీలించారు. తీవ్రత పెద్దది కావడంతో అతడిని గోల్ఫ్ కార్ట్?లో పెవిలియన్?కు తరలించారు. దీంతో పంత్ ఇన్నింగ్స్ మధ్యలోనే రిటైర్ హర్ట్?గా వెనుదిరగాల్సి వచ్చింది. పంత్ క్రీజును వీడిన సమయంలో 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు.పంత్ గాయం టీమ్‌ఇండియాకు పెద్ద ఎదురు దెబ్బగా మారనుంది. అతడు బ్యాటింగ్?కు రాకపోతే భారత్ తొలి ఇన్నింగ్స్?లో 9 వికెట్లతోనే ఆడాల్సి ఉంది. ఇది జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. జట్టుకు అవసరమైతే పంత్ బ్యాటింగ్?కు దిగుతాడని బీసీసీఐ తాజాగా పేర్కొంది. ఇక బ్యాటింగ్ తర్వాత పంత్ డగౌట్?కే పరిమితం అవుతాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ కొనసాగిస్తాడు.ఈ మ్యాచ్?లో పంత్?కు తాను రివర్స్ స్వీప్ షాట్ ప్రయత్నించినప్పుడే గాయపడ్డాడు. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ స్పందించాడు. అతడికి సీరియస్ ఇంజ్యూరీ కాకుంటే బాగుండు అని కోరాడు. కాలు క్రాక్ రావడం లేదా విరగడం వంటిది జరగకూడదని ఆశించాడు. అదే క్రమంలో పంత్ ఈ విధంగా ఇంకెప్పుడు రివర్స్ స్వీప్ ఆడవద్దని అన్నాడు. ఒకవేళ పంత్ దూరమైతే భారత్?కు పెద్ద దెబ్బ పడినట్లే అని పాంటింగ్ పేర్కొన్నాడు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609